అక్రమంగా మట్టి తరలింపు

- లేఅవుట్లకు పోలవరం కాలువ మట్టి
- చోద్యం చూస్తున్న అధికారులు

ఏలేశ్వరం: అధికారంలోకి వచ్చిందే అవినీతి కోస మన్నట్టుగా ఉంది టీడీపీ నేతల పరిస్థితి. అవినీతే తమ ప్రథమ కర్తవ్యమన్నట్టు రెచ్చిపోతున్నారు. ప్రతిరోజు మట్టి లేదా ఇసుక మరైదేనా అక్రమంగా తరలించడం సొమ్ము చేసుకోవడమే వారి పనిగా పెట్టుకున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి నియోజకవర్గ, మండల ప్రజాప్రతినిధులు ప్రధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. మండలంలోని సిరిపురం పంచాయతీ చిన్నింపేట గ్రామంలో జాతీయ రహదారిని అనుకుని రెండు లేవుట్లు వేస్తున్నారు. దీనిని ఫిల్లింగ్ చేయడానికి పెద్దనాపల్లిలోని పోలవరం కాలువ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. గత సోమవారం రాత్రి నుంచి జేసీబీల సాయంతో లారీలతో మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. నిబంధనల ప్రకారం పోలవరం కాలువ మట్టిని ఎవరైన వాడుకోవడం నిషేధం. అలాంటిది ఆ మట్టిని గతంతోపాటు ప్రస్తుతం వందలాది లారీ లతో తరలిస్తున్నారు. దీనికి సంబంధించిన అధికా



పెద్దనాపల్లిలో పోలవరం మట్టి తరలిస్తున్న దృశ్యం

రులు చూసీచూడనట్టు వ్యహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

అవినీతే లక్ష్యం

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నుంచి అవి నీతే లక్ష్యంగా పెట్టుకున్నారనే ఆరోపణలు వినివిస్తు న్నాయి. ఇటీవల తిమ్మరాజుచెరువు నుంచి నిబంధ నలకు విరుద్ధంగా వందలాది లారీలతో మట్టిని ఇటుక బట్టీలకు తరలించారు. దీనిపై అధికారులకు ప్రశ్నిస్తే రైతుకు అనుమతి ఇచ్చామని జీవోను చూపించారు. తీరా చూస్తే దానిలో పదివేల క్యూబిక్‌ల(3,500 టన్నుల) మట్టిని తరలించేందుకు అనుమతి ఉంది. దానిని అడ్డంపెట్టుకొని దాదాపు లక్ష క్యూబిక్‌ల మట్టిని తరలించారు. దీనిపై అధికారులను వివరణ కోరితే నోరువెళ్లబెట్టారు. టీడీపీ నేతలు తాము చేసిన



చిన్నింపేటలో సిద్ధం అవుతున్న లేఅవుట్

అవినీతికి సంబంధిత అధికారులకు రెండు చేతుల సొమ్ములు అందిస్తుండడంతో వారు మౌనం పాటిస్తు న్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఇబ్బంది పడుతున్న ప్రజలు

ఏలేశ్వరం నగర పంచాయతీ ప్రజల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇంటి నిర్మాణం నిమిత్తం పునా దుల్లోకి మట్టి కావాలంటే స్థానిక నాయకుడు ట్రాక్ట ర్‌కు ఇంత సొమ్ము ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇటీవల రిటైర్ అయిన డివిజనల్ స్థాయి అధికారి తన స్థలంలోకి మట్టి తరలించేందుకు నానా ఇబ్బందులకు గురి చేశారు. స్వయంగా నియోజకవర్గ ప్రజాప్రతినిధి చెప్పినా స్థానిక నాయకుడు పట్టించుకోలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలి.

ఘనంగా వరల్డ్ యూత్ స్కిల్ డే



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జీసీడీవో మహేశ్వరి, ప్రిన్సిపాల్ బాలామణికుమారి

శంఖవరం: స్థానిక కస్తూర్బి గాంధీ బాలిక విద్యాలయంలో వరల్డ్ యూత్ స్కిల్ డేను ఘనం గా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, క్విజ్ పోటీలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పి.ఉమామహేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్ని ప్రతిభ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఒకేషనల్ కోర్స్ నేర్చుకోవడం ద్వారా మరిన్ని స్కిల్స్ నేర్చుకోవడం ద్వారా అవి జీవితంలో ఉపయోగపడతాయన్నారు. అనం తరం విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల డ్రాయింగ్‌లను పరిశీలించి, అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలా మణికుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

తపోవనాన్ని సందర్శించిన తెలంగాణ మంత్రి



తపోవరం మహాస్వామిని కలసిన తెలంగాణ మంత్రి లక్ష్మణ్‌కుమార్

తుని రూరల్: కుమ్మరిలోవ తపోవనం ఆశ్ర మాన్ని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఎ.లక్ష్మణ్ కుమార్ సందర్శించారు. మంగళవారం ఆశ్రమానికి వచ్చిన ఆయన రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశ్రమంలో కొంతసేపు గడిపారు. తపోవనానికి వచ్చిన మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు వేదపండితుల ఆశ్రమ మర్యాద లతో స్వాగతం పలికారు. పీఠాధిపతి సచ్చి దానంద సరస్వతీ మహా స్వామిని కలుసుకుని ఆశీస్సులు పొందారు. తహసీల్దార్ జీవీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమానికి వితరణ



ఆశ్రమానికి వితరణ చేస్తున్న స్వరూప్, యూత్‌సభ్యులు

ఏలేశ్వరం: హెల్పింగ్ యూత్ ఆధ్వర్యంలో పట్ట ణంలో మంగళవారం స్వామి దయానంద సేవా ఆశ్రమానికి వితరణ చేశారు. హెల్పింగ్ యూత్ సభ్యుడు మద్దుల స్వరూప్ తన కుమారుడు రుద్విక్ జన్మదినం పురస్కరించుకుని ఆశ్రమా నికి ఫ్యాన్, కుక్కర్, పది చాపలు అందజేశారు. ఈసందర్భంగా స్వరూప్ మాట్లాడుతూ తన కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకుని తమ వంతు సాయంగా అందించినట్టు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బిస్కట్లు, డ్రింక్స్ పం పిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు వంకాయల వెంకటశెట్టి, దంగేటి మురళీకృష్ణ, రామ్‌లాల్, ఎస్‌కే ఆలీ, వెదుళ్ల అప్పాజీ, ఎస్‌కే ఆలీషా తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలని వినతి



తునిలో నిరసన తెలుపుతున్న ప్రభుత్వ పెన్షనర్లు

తుని: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరిం చాలని స్థానిక రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు త్రిమూర్తులు, గౌరవాధ్యక్షుడు మాధవరావు డిమాండ్ చేశారు. స్థానిక తహసీ ల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ఆ మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ వాలిడేషన్ సవ రణ బిల్లు, పీఎఫ్‌ఆర్డీ చట్టంను రద్దు చేయాల ని, రాష్ట్ర పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, డీఏ బకాయిలను చెల్లించాలని, సమగ్ర ఆరోగ్య బీమ పథకాన్ని ప్రవేశపెట్టాలని, 2018 నుంచి ఎరియర్లు చెల్లించే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేసినట్టు సంఘ ప్రతిని ధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు వీఎస్‌ఆర్ ఆంజనేయ ప్రసాద్, జీ కృష్ణ, జోషఫ్, అప్పలస్వామి, జీవీ స్వామి, అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుని దర్శించిన తెలంగాణ మంత్రి అడ్లూరి



సత్యదేవుని సన్నిధిలో తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ దంపతులు

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం లోని వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవాలయాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించారు. ఆలయం వద్ద వారికి పండితులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులు వేదాశీస్సులు అందజేయగా స్వామివారి ప్రసాదాలను ఏఈఓ కృష్ణారావు అందచేశారు.

జగ్గంపేటలో తొలి అడుగు కార్యక్రమం

జగ్గంపేట: గ్రామంలో మంగళవారం తొలిఅ డుగు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ మెంబర్ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్రం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొం గూరు నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్థానిక శెట్టిబలిజీ పేటలో జరిగిన కార్యక్రమం లో మంత్రి కరపత్రాలను పంపిణీ చేశారు.

పోతులూరులో ముద్రగడ పర్యటన



పోతులూరులో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ముద్రగడ గిరిబాబు

ప్రత్తిపాడు రూరల్: పోతులూరులో వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించారు. గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు శెట్టి సత్యనారాయణ కుమారుడు కొండబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆయన కుటుం బాన్ని ముద్రగడ గిరిబాబు మంగళవారం పరామ ర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలు సుకున్నారు. అనంతరం గిరిబాబు పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. వైఎస్సార్ సీపీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచి కష్టపడి పని చేయాలన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొండి రాంబాబు, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు, పార్టీ నాయకులు రామిశెట్టి నాని, రేఖా కృష్ణార్జున, చక్కపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా సాయినవీన్

తొండంగి: మండల పరిషత్ ఎంపీడీవోగా తుని ఎంపీ డీవో సాయినవీన్ మంగళవారం బాధ్యతలు స్వీకరిం చారు. ప్రస్తుతం ఎంపీడీవో బి.రాజేశ్వరరావును శ్రీకా కుళం జిల్లా కోటబొమ్మాళి మండల పరిషత్‌లో ప్రభుత్వ నిధులు సుమారు రూ.14.86 లక్షలు దుర్విని యోగం చేయడంతో ఆయనను సస్పెండ్ చేస్తూ ఇటీ వల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమి షనర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఈనేపథ్యంలో తుని మండలం ఎంపీడీవో సాయినవీ న్‌కు తొండంగి మండల ఎంపీడీవో ఇన్‌చార్జి బాధ్య తలు అప్పగిస్తూ జిల్లా పరిషత్ సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు మంగళవారం ఆయన తొండంగి ఎంపీడీఓ(ఎఫ్ఏసీ)గా బాధ్యతలు స్వీకరించారు.

స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థికి నగదు బహుమతి



జగ్గంపేటలో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి చెక్కు అందజేస్తున్న మాజీ మంత్రి తోట నరసింహం, తోట శ్రీరాంజీ

జగ్గంపేట: గ్రామానికి చెందిన విద్యార్థి కణితి సోమశేఖర్ ఏయూ సెట్ పరీక్షలో స్టేట్ 11వ ర్యాం కు సాధించడంతో అతనికి విద్యా ప్రోత్సాహంగా రూ.పది వేలు నగదు బహుమతిని అందజేశారు. జగ్గంపేట శివారు సీతానగరం గ్రామానికి చెందిన కురుటూరి చారిటుబుల్ ట్రస్టు ఈ బహుమతిని అందించింది. జగ్గంపేటలోని వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తోట నరసింహం, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీరాంజీ చేతుల మీదగా రూ.10వేలు చెక్కును సోమశేఖర్‌కు అం దజేశారు. శ్రీ కరుటూరి చారిటుబుల్ ట్రస్టు చైర్మ న్, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కురుటూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ ట్రస్టు తరుపున ప్రతి ఏటా మంచి విద్యావంతులను గుర్తించి వారికి నగదు పారితోషకాన్ని అందజేస్తు న్నామని ఈసారి సోమశేఖర్‌ను ఎంపిక చేసి అత నికి తమ పార్టీ నేతలు చేతుల మీదగా చెక్కును అందజేమని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందని పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి శిక్షణకు ప్రత్తిపాడు ఎంపీడీఓ



ఎంపీడీఓ కుమార్‌బాబు

ప్రత్తిపాడు: విజయ వాడ ఏపీఎస్ఐఆర్‌డీ అండ్ పీఆర్ శాఖ కానూరులో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను స్థానికీకరణ చేయడం పై ఈనెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో జరుగనున్న శిక్షణ తరగతులకు కాకినాడ జిల్లా నుంచి ప్రత్తిపాడు ఎం పీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు ఎంపికయ్యారు. ఒక్కో జిల్లా నుంచి ఒక్కొక్క ఎంపీడీఓను మాస్టర్ ట్రైనీగా ఎంపిక చేస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్తిపాడు ఎంపీడీఓతో పాటు అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి కె.గంగవరం ఎంపీడీఓ ఎస్.శ్రీనివాస రావు, తూర్పు గోదావరి జిల్లా నుంచి సీతానగరం ఎంపీడీఓ ఎం.భారతిని ఎంపిక చేసినట్టు కమిషనర్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్యనారాయణ మూర్తి

ప్రత్తిపాడు ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు మాస్టర్ ట్రైనీ శిక్షణకు వెళుతున్న సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఎంపీడీఓ కార్యాలయ పరిపా లనాధికారి ఏవీఆర్ సత్యనారాయణ మూర్తి నియ మితులయ్యారు. మంగళవారం సాయంత్రం ఎం పీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ



విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందజేసిన సిబ్బంది

తొండంగి: స్థానిక శృంగవృక్షంలో ఉన్న తొండంగి జెడ్పీ హైస్కూల్లో మంగళవారం విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.సత్యనారా యణ ఆధ్వర్యంలో పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ ఉండ్రాసపు గంగాధర్ తదితరులు విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు స్కూల్ బ్యాగ్‌లను అందజే శారు. ఆరు నుంచి పదో తరగతికి చెందిన విద్యార్థు లందరికీ స్కూల్ బ్యాగులు అందజేసినట్టు హెచ్ ఎం వివరించారు. గ్రామపెద్దలు దూలం అప్పా రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు తొండంగిలో వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశం

తొండంగి: సూపర్ సిక్స్‌తోపాటు అనేక సంక్షేమ పథకాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీ ప్రజల్ని మోసం చేసిన తీరుపై వైఎస్సార్ సీపీ మండల విస్తృత స్థాయి సమావేశం గురువారం తొండంగిలో నిర్వహించనున్నట్టు ఆ పార్టీ మండల కన్వీనర్ బత్తుల వీరబాబు తెలి పారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మం త్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో బాబూ ష్యూరిటీ మోసం గ్యారంటీ మండల స్థాయి విస్తృత సమా వేశం గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుందన్నారు. గ్రామాల్లోని పార్టీ నాయ కులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

ముగిసిన బీఎల్వోల శిక్షణ



శిక్షణ పూర్తిచేసుకున్న బీఎల్వోలతో నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు

ప్రత్తిపాడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో రెం డు రోజుల పాటు బూత్ లెవెల్ అధికారు (బీఎ ల్వో)ల శిక్షణా తరగతులు మంగళవారం సాయం త్రంతో ముగిశాయి. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నియోజకవర్గ ఎలక్టోరల్ రిజి స్ట్రేషన్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీలో బూత్ లెవెల్ అధికారులదే కీలకపాత్ర అని చెప్పారు. ఓట రుగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో చేర్చాలన్నారు. పోలింగ్ కేంద్రాల భద్రత, ఓటరు జాబితా, ఓటరు జాబితాలో తొలగింపులు, చేర్పులు తదితర అంశాలపై బీఎల్వోలు పారద ర్శకంగా వ్యవహరించాలన్నారు. ఓటరు జాబితా తయారీలో బీఎల్వోల పాత్రపై నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ ఎ.శ్రీనివాసరావు వివరించారు. ఈ శిక్షణ తరగ తులకు అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనీగా ఏఎస్ఓ ఆలీ వ్యవహరించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసు కున్న బీఎల్వోలకు ప్రశంసా పత్రాలను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ ఎ.శ్రీనివాస రావు అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎల క్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహసీల్దార్ ఎం.సూర్య ప్రభ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మావుళ్లమ్మతల్లి జాతర

రౌతులపూడి: ఎ.మల్లవరం గ్రామ మావుళ్లమ్మ తల్లి జాతరను వైభవంగా నిర్వహించారు. ఉదయం నుం చి గ్రామంలోని ప్రజలంతా కుటంబ సమేతంగా ఆల యానికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో తొలి ఏకాదశి తరువాత వచ్చే మంగళవారం రోజున ఈ పండగను చేసుకో వడం ఇక్కడ వారి ఆనవాయితీ. అయితే కొన్ని సం ఘటనలు కారణంగా గత వారం చేసుకోవాల్సిన పం డగను ప్రజలంతా మంగళవారం నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని, గ్రామంలో ప్రధాన వీధు లన్నీ విద్యుద్దీపాలను చేశారు. వారం రోజుల పాటు ప్రజలంతా తిలకించేందుకుగాను డప్పులు, మంగళ వాయిద్యా లు, గరగల నృత్యాలు, కోలాటం, జాన పద నృత్యాలు, సాంఘిక నాటకాలు వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో బాటు కనులు మిను మిట్లు కొలిచేలా బాణసంచా కాల్పులతో గ్రామమం



ఎ.మల్లవరంలో సువర్ణపుష్పాలతో అలంకరించిన మావుళ్లమ్మతల్లి అమ్మవారు

తా ఆధ్యాత్మిక శోభతో మార్మోగింది. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

జగ్గంపేట: స్థానిక శుభాష్ వీధిలో ఉన్న వరసిద్ధి వినా యక ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన వాసవీ కన్య కాపరమేశ్వరి అమ్మవారు మంగళవారం శాకంబరిగా దర్శనమిచ్చారు.

అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

గండేపల్లి: సమావేశానికి హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్టు ఎంపీడీఓ కె.చంద్రరావు తెలియజేశారు. గండేపల్లి మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో వైఎ స్సార్ సీపీ నాయకులు, ఎంపీపీ చలగళ్ల దొరబాబు అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం మంగ ళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఎక్సైజ్, ప్రొహిబిషన్, పుష్కర, సాం ఘిక సంక్షేమ, సహకార, సొసైటీ, ఇరిగేషన్, సర్వశిక్షా అభియాన్ తదితర శాఖల అధికారులు సర్వ సభ్య సమావేశానికి హాజరుకాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఫోర్ (పబ్లిక్, ప్రైవేటు పీపుల్, పార్టీ స్పేషన్) పథకం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువనున్న 20 శాతం మంది కుటుంబాలు ఆర్థిక, సామాజిక అభివృద్ధి పరంగా ఆ కుటుంబాలను పైకి తీసుకువ చ్చేందుకు అవకాశం ఉన్న ఉద్యోగులు, నేతలు, తది తరులు దత్తత తీసుకోవాలని తెలియజేశారు. ఎం పీపీ దొరబాబు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృ షి చేద్దామన్నారు. ప్రైవేటు స్కూళ్లకు ఎంపికైన విద్యా ర్థులకు ఉచిత విద్యను అందించడంలో పూర్తి స్థాయిలో జరగడం లేదని తాళ్లూరు ఎంపీటీసీ రాం బాబు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నీలా ద్రిరావుపేట సగరుపేటలో డ్రైన్ నిర్మాణానికి తీర్మానం చేస్తే బాగున్న రోడ్డుపై గ్రామస్తులు కొం దరు మట్టి వేయించడంపై తగిన చర్యలు తీసుకో



గండేపల్లి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దొరబాబు.

నున్నట్టు డిప్యూటీ ఎండీఓ ఐఎస్ శ్రీనివాస్ తెలి పారు. తహసీల్దార్ ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ రేషన్ కార్డ్స్, చెరువుల ఆక్రమణలు, ఇంటి స్థలం తదితర అంశాలపై వివరించారు. వివిధ శాఖల అధి కారులు ప్రసంగించిన ఈ కార్యక్రమంలో ఎంపీటీ సీలు తదితరులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో మెరుగైన ఫలితాలు



బిళ్లనందూరులో రైతులకు వరిసాగుపై అవగాహన కల్పిస్తున్న ఏఓ చంద్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాస్

కోటనందూరు: విత్తనశుద్ధితో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి కేజే చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని ఎస్సార్ పేట, బిళ్లనందూరు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ నారువేసే ముందు వరి విత్తనాలకు సుడోమో నాస్ పొడర్‌తో కలిపి విత్తనశుద్ధి చేయడం ద్వారా తెగుళ్లను అరికట్టడంతోపాటు మంచి దిగుబడి సాధించవచ్చన్నారు. వరిసాగులో నీరు, ఎరు వులు, పురుగుమందుల యాజమాన్యంపై రైతు లకు అవగాహన కల్పించారు. నారుమళ్లను సంద ర్శించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు జగ్గఅప్పారావు, సురేష్, రైతులు పాల్గొన్నారు.

ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

ప్రత్తిపాడు రూరల్: వరి సాగులో అవసరానికి మించి ఎరువులు వాడరాదని జగ్గంపేట ఏడీఏ శ్రీనివాస్ అన్నారు. పెద్దిపాలెంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి జోకా అమృత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఖరీఫ్ సీజన్‌లో వరి నాట్లు వేసుకొనే ముం దు దమ్ములో మొదటిగా పొటాష్, సూపర్ ఎరు వులను వినియోగించాలని ఆయన రైతులకు సూచించారు. రైతులకు 80 శాతం సబ్సిడీపై డ్రోన్స్ ఉన్నాయని రైతు వాటా కింద రూ.2 లక్షలు చెల్లిస్తే డ్రోన్లను ఇవ్వనున్నట్టు తెలిపారు. కౌలు రైతులు సీసీఆర్‌సీ కార్డులను రెన్యూవల్ చేసుకోవాలన్నారు. పంట పొలాల గట్లపై అం తర పంటగా కంది పంటను సాగు చేసి అదనపు ఆదాయాన్ని పొందాలన్నారు. మండల ఉద్యాన అధికారి కె.దివ్యశ్రీ కొత్తగా ఆయిల్ పామ్ మొక్కల నాట్లు, డ్రిప్ ఇరిగేషన్ గురించి వివరిం చారు. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు, రైతులు, వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హైవేపై ప్రయాణం ప్రమాదం



పట్టు తప్పితే జారి పడేలా ఆటో వెళుతున్న ప్రయాణికులు



హైవేపై అతివేగంగా ట్రాక్టర్, మినీ వ్యాన్‌పై వెళుతున్న ప్రయాణికులు



మినీవ్యాన్ కేబిన్‌పై కూర్చున్న ప్రయాణికులు

తొండంగి: నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలు చూస్తున్నా వాహనదారులు నిర్లక్ష్యంగా ప్రయాణం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా గూడ్స్ వాహనాలు మినీ వ్యాన్లు, ఆటోలు, ట్రాక్టర్లపై ప్రయాణికులను ఎక్కిం చుకుని జాతీయ రహదారిపై ప్రమాదకరంగా రాకపో కలు సాగిస్తున్నారు. మద్యం మత్తులో కేకలు వేస్తూ జోష్‌గా అతివేగంగా వెళుతూ ఉన్న వాహనాలు బెండ పూడి జాతీయ రహదారిపై మంగళవారం కనిపిం చాయి. ఒక మినీ వ్యాన్ ట్రక్‌లో ఖాళీ ఉన్నప్పటికీ కేబి న్‌పై ఎక్కి కూర్చున్నారు. దీనిని చూసిన తోటి వాహన దారులకు ఆందోళనకు గురి చేసింది. వందలాది సం ఖ్యలో వాహనాలు ఈవిధంగా ప్రమాదకర ప్రయా ణాలు సాగిస్తున్నప్పటికీ రవాణా శాఖ, పోలీసు శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరో పణలు వినిపిస్తున్నాయి. తరచూ జాతీయ రహదారు లపై రోడ్డు ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా వాహనదారుల్లో కనీస మార్పు కానరావడం లేదు. రహదారులపై నేష నల్ హైవే అథారిటీ, పోలీసు శాఖలకు చెందిన సీసీ కెమేరాలు ప్రతి జంక్షన్‌లోనూ ఉన్నాయి. అయినప్ప టికీ నిబంధనలకు విరుద్ధంగా రాకపోకలు సాగించే వాహనాలపై చర్యలు ఉండడంలేదు. ఇప్పటికేనా సం బంధిత శాఖల అధికారులు పటిష్టమైన చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సు

తుని: విద్యార్థుల సౌకర్యార్థం తుని డిపో నుంచి అద్దరిపేట, ఉప్పాడ మీదుగా కాకినాడకు అదనపు బస్సు సర్వీసును నడు పుతున్నట్టు డిపో మేనేజర్ జీజీవీ రమణ మంగళవారం తెలి పారు. ఈ రూట్‌లో ఇప్పటికే 5 బస్సులు 15 ట్రిప్పులు తిరుగు తున్నాయన్నారు. సోమవారం యూ కొత్తపల్లి మండలం అమీ నాబాద్‌లో ఆర్టీసీ బస్సు ఆపి విద్యార్థులు నిరసన చేపట్టార న్నారు. విద్యార్థుల నిరసనపై స్పందించిన జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు ఆదేశాలతో బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్టు చెప్పారు.